**నగర పాలక సంస్థ, గుంటూరు**

**పత్రికా ప్రకటన**

తేది: 7-04-2025

## ఈ నెల 30 లోపు ఏక మొత్తంలో ఆస్తి పన్ను చెల్లింపుపై 5 శాతం రాయితీ

2025-26 ఆర్ధిక సంవత్సరానికి సంబందించి 2 అర్ధ సంవత్సరాల మొత్తం ఆస్తి పన్నును ఏక మొత్తంగా ఏప్రిల్ నెలాఖరులోపు చెల్లించే వారికి మొత్తం పన్నుపై 5 శాతం రాయితీని రాష్ట్ర ప్రభుత్వం అవకాశం కల్పించిందని, సోమవారం నుండి ఈఆర్పీ సర్వర్ అందుబాటులోకి వచ్చినందున నగరంలోని పన్ను చెల్లింపుదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేస్కోవాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఐఏఎస్ గారు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ సందర్భంగా కమిషనర్ గారు మాట్లాడుతూ ఆస్తి పన్నుదారులకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త తెలిపిందని, 2025-26 ఆర్ధిక సంవత్సరం మొత్తానికి ఆస్తి పన్నును ఏప్రిల్ 30 నాటికి చెల్లించిన వారికి ఆస్తి పన్నులో 5% రాయితీ కల్పించిందన్నారు. 2025-26 డిమాండ్ ని మున్సిపల్ శాఖ ఈఆర్పీలో అప్లోడ్ చేసినందున, పన్ను చెల్లించి 5శాతం రాయితీని వినియోగించుకోవచ్చాన్నారు. కావున ఆస్తి, ఖాళీ స్థల పన్నుదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరుచుకొని నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయం, సర్కిల్ కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన ట్యాక్స్ కలెక్షన్ కేంద్రాల్లో ఈ నెలాఖరు లోపు ఆస్తి పన్ను చెల్లించి రాయితీ పొందాలని కోరారు.